జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
శనివారం 5,ఏప్రిల్ ,2025 www.prajajyothinews.com పేజీలు : 8

## ఈవీఎం గోదాం పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి) :**

భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో గల ఈవీఎం గోదాంను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పని తీరు, మంటల నియంత్రణ పద్ధతులను పర్యవేక్షించారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట జనగామ ఆర్డీఓ గోపీరాం, తహసీల్దార్ హుస్సేన్, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, ఎన్నికల

# ఎమ్మెల్యే దొంతికి మంత్రి పదవి కేటాయించాలి

### -రాజకీయ నిబద్ధతకు నిజాయితీకి నిదర్శనం దొంతి -మంత్రి పదవికి ఎమ్మెల్యే దొంతి అర్హుడు



**నెక్కొండ ఏప్రిల్ 4 (ప్రజాజ్యోతి)**

నర్సంపేట ఎమ్మెల్యే సీనియర్ నేత ఏఐసీసీ సభ్యులు దొంతి మాధవరెడ్డి కి మంత్రి వర్గంలో చోటు కల్పించాలని నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ తిరుపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ అది నాయకత్వానికి విజ్ఞప్తి చేసారు.. తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వంలో మరో ఆరు మంత్రి పదవులను భర్తీ చేయాలని చూస్తున్న నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు రాజకీయ నిబద్ధతకు నిజాయితీకి నిదర్శనమైన నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి కి మంత్రి పదవి కేటాయించాలని.. 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఎన్నోవ్వయ ప్రయాసాలు ఒడిదుడుకులను అనుభవిస్తూ నర్సంపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని ఆయన అన్నారు..నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామ సర్పంచిగా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి సొసైటీ చైర్మన్ గా డిసిసిబి చైర్మన్ గా ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పనిచేసి పిసిసి సభ్యులుగా ఏఐసీసీ సభ్యులుగా పదవులు చేపట్టి నిబధత క్రమశిక్షణ కు మారుపేరుగా నిలిచి కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం అహర్నిశలు కష్టపడి రాష్ట్ర నాయకుడిగా గుర్తింపు పొంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ వారు చేపట్టిన పాదయాత్రలో చురుకైన పాత్ర పోషించి 2004 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల పొత్తులో భాగంగా నర్సంపేట టికెట్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంభంపాటి లక్ష్మారెడ్డికి టికెట్ కేటాయిస్తే లక్ష్మారెడ్డి గెలుపులో కీలక పాత్ర పోషించాడని 2009లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి కొద్ది తేడాతో ఓటమి చవి చూసినప్పటికీ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తూ వచ్చారని 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దొంతి మాధవరెడ్డి కి టికెట్ కేటాయించకుండా మోసం చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మరియు నియోజకవర్గ ప్రజల బలమైన కోరికతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఏకైక స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్రవ్యాప్తంగా దొంతి మాధవరెడ్డి ప్రభంజనం సృష్టించారని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచిన.. వివరాలు 2లో..

## పరకాల పోలీస్ స్టేషన్ సందర్శించిన వరంగల్ పోలీస్ కమిషనర్



**పరకాల ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి) :**

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ శుక్రవారం పరకాల డివిజన్ పరిధిలోని పరకాల పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా పరకాల పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్ క్రాంతి కుమార్ ను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి. స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్‌వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు... వివరాలు 2లో..

## రేషన్ దుకాణాలకు సన్నబియ్యం రవాణా, పంపిణీని వేగవంతం చేయాలి

### -సన్నబియ్యం పంపిణీ పథకంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**జనగామ స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి) :**

రేషన్ దుకాణాలకు సన్న బియ్యం రవాణా, పంపిణీని వేగవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. శుక్రవారం, హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యం సరఫరాపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో... - 2లో..

## లంబాడీల ఐక్యవేదిక గోడపత్రిక ఆవిష్కరణ



**మరిపెడ,ఏప్రిల్04(ప్రజాజ్యోతి):** లంబాడీల ఐక్యవేదిక మరిపెడ మండలం ఇన్చార్జి గూగులోతు దేవేందర్ నాయక్ ఆధ్వర్యంలో లంబాడీల ఐక్య వేదిక మరిపెడ మండల కార్యాలయం లో శాంతి యుత నిరసన ర్యాలీ మరియు శాంతి యుత నిరసన ధర్నా యొక్క గోడ ప్రతి ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డోర్నకల్ నియోజకవర్గ లంబాడీల ఐక్య వేదిక ఇంచార్జ్ ప్రవీణ్ నాయక్ ముఖ్య అతిథి గా హాజరయ్యారు. లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్య సమన్వయకర్త జాదవ్ రమేష్ నాయక్ సూచనల మేరకు ఏప్రిల్ 06 తేదీనతలపెట్టిన శాంతియుత నిరసన ర్యాలీ మరియు శాంతియుత నిరసన ధర్నా కు లంబాడీ సంఘాల ప్రతినిధులు కచ్చితంగా ప్రతి ఒక్కరు హాజరవ్వాలని కోరారు. మాకుల మన అందరికీ తెలిసిన విధంగా మాకుల భావసింగ్ బావ క్షేత్రంలో వెంకటేశ్వర స్వామి పేరు మీద పూజలు జరుగుతున్నాయి దాని పక్కనే దండి మ్యారామ యాడీ పేరు మీద ఆదివాసి గిరిజన లంబాడీలు తమ యొక్క మొక్కలను యాట పోతుల రూపంలో కోళ్ల రూపంలో చెల్లించుకుంటూ ఉంటారు. అతి పురాతనమైన దండి మ్యారామ యాడీ గుడిని పెద్దగా కట్టిన పిమ్మట అట్టి దేవాలయంలో జగజ్జనని దండి మ్యారామ యాడీ పేరు మీద లేదా జగజ్జనని మ్యారామ యాడీ లేదా జగజ్జనని జగదాంబ మాత పేరు మీద విగ్రహావిష్కరణ జరగాల్సి ఉండగా ఆదివాసి గిరిజన లంబాడీలను కించపరిచే విధంగా సభ్య సమాజం ముందు లంబాడీలను అవమానించి మారెమ్మగా కొత్త విగ్రహాన్ని ప్రతిష్ట కు పూనుకున్న కారకులను వెంటనే విధుల నుండి తొలగించాలని అలాగే 40 లక్షల ఆదివాసి గిరిజన లంబాడీల మనోభావాలను కించపరిచిన సదరు వ్యక్తులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని అలాగే విగ్రహ ప్రతిష్ట కేవలం జగజ్జనని దండి మారాయా యాడీ పేరు మీద లేదా జగజ్జనని మ్యారామ యాడీ పేరు మీద లేదా జగజ్జనని జగదంబ మాత పేరు మీద విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం చేయాలని కోరడం జరిగినది. లేనియెడల అట్టి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని అడ్డుకుంటాని లంబాడీల ఐక్య వేదిక ద్వారా హెచ్చరిస్తున్నామని తెలిపారు. దీనికి సంబంధించి జిల్లాలో ఉన్న లంబాడీ కుల సంఘాల నాయకులు అందరిని సంప్రదించడం జరిగిందని అన్ని కుల సంఘాల నాయకులు వస్తామని తెలియజేశారు. ఇప్పటివరకు మద్దతు తెలిపిన సంఘాలలో ముఖ్యంగా గోర్ సభ, లంబాడి హక్కుల పోరాట సమితి, లంబాడి హక్కుల పోరాట సంఘం అలాగే టెస్టా ఉద్యోగ సంఘం మరియు సేవాలాల్ సేన నాయకులు మద్దతు తెలిపారని అని అన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ మండల సెక్రెటరీ మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు ప్రోటోకాల్ అవగాహన కల్పించాలి

**-బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సురేందర్**



**భీమదేవరపల్లి ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి :** కాంగ్రెస్ కార్యకర్తల కు, నాయకులకు ప్రోటోకాల్ మీద అవగాహన లేనట్టుంది అని మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మండల సురేందర్ శుక్రవారం మండలంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సురేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులకు రాజ్యాంగ పట్ల గౌరవం లేదు. మండలంలోని ఉన్న గ్రామాల రేషన్ షాపులకు ఫ్లెక్సీ బ్యానర్లు పెట్టి స్థానిక మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఫోటోలు వేసుకొని కాంగ్రెస్ పార్టీ అని బ్యానర్లు పెడుతున్నారు. వారు సొంతగా బ్యానర్లు పెట్టదలుచుకుంటే రేషన్ షాప్ కు దూరంగా ఏర్పాటు చేసుకోవాలి. కానీ రేషన్ షాపుకు పెట్టే బ్యానర్ పై ప్రజా ప్రతినిధుల ఫోటోలు మాత్రమే ఉండాలి అన్న అవగాహన వాళ్లకు లేనట్టుంది. దీనిపై సంబంధిత పౌరసరఫరా శాఖ వారు, ఎమ్మార్వో గాని స్పందించాలి. అంతేకాకుండా కళ్యాణ లక్ష్మి చెక్కులు పంచినా కూడా కాంగ్రెస్ కార్యకర్తల చేతుల మీదుగానే ఇస్తున్నారు. కార్యకర్తలకు అవగాహన లేదన్న సంగతి మంత్రి కి తెలిసి ఉన్నదో లేదో. ముఖ్యమంత్రికి రాజ్యాంగం అంటే కోర్టులంటే గౌరవం లేదు కార్యకర్తలకు ప్రభుత్వ నిబంధనల పట్ల గౌరవం లేదు. అధికారులకు పట్టింపు లేదు. అందరూ అందరే అన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎంపీటీసీ అప్పని పద్మ బిక్షపతి, ముల్కనూర్ పట్టణ అధ్యక్షుడు శనిగరపు సదానందం, సీనియర్ నాయకుడు ధర్నా శ్రీనివాస్, మాడుగుల అశోక్, గుడికందుల రాజు, పూర్ణచందర్, శ్రీనాథ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాలకు సన్నబియ్యం రవాణా, పంపిణీని వేగవంతం చేయాలి

జనగామ స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి) : రేషన్ దుకాణాలకు సన్న బియ్యం రవాణా, పంపిణీని వేగవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. శుక్రవారం, హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యం సరఫరాపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ దృశ్య మాధ్యమ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కిలో బియ్యానికి రూ. 40కి పైగా వెచ్చించి ప్రజలకు ఉచితంగా సరఫరా చేశామని, చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ 70 నుంచి 80 శాతం వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేశారని, దీన్ని గమనించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యాన్ని 84 శాతం జనాభాకు ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, 84 శాతం జనాభా ఆహార భద్రతకు సుస్థిరత ఏర్పడిందన్నారు. రేషన్ దుకాణాలకు సన్న బియ్యం సరఫరా రవాణాను వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి, సన్న బియ్యం రవాణాపై కలెక్టర్ లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ నెల 6న శ్రీరామ నవమి సందర్భంగా సీఎం భద్రాచలం రానున్నారని, సన్న బియ్యం స్వీకరించిన దళిత గిరిజన కుటుంబాలతో కలిసి భోజనం చేస్తారని మంత్రి వెల్లడించారు. జిల్లా స్థాయిలో కూడా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పేదలతో కలిసి ప్రభుత్వం సరఫరా చేస్తోన్న సన్న బియ్యంతో భోజనం చేయాలని మంత్రి సూచించారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి, 30 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని ఆహార భద్రత కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ఈ మేరకు ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలన్నారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా ప్రారంభించామని, దీనికి కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ కారణంగా రేషన్ దుకాణాల వద్ద ఒకేసారి డిమాండ్ పెరిగిపోతున్నందున బియ్యం రవాణాను వేగవంతం చేయాలని, రేషన్ దుకాణాల వద్ద అవసరమైన మేర బియ్యం అందుబాటులో ఉండాలని సూచించారు. సంచుల కొరత ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలని, సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సన్న బియ్యం పంపిణీపై ప్రభుత్వ చిత్తశుద్ధి చాటేలా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. నూతన ఆహార భద్రత కార్డుల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఈ వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులతో సమీక్షించి, దిశానిర్దేశం చేశారు. జిల్లాలో మొత్తం (335) రేషన్ దుకాణాలు ఉన్నాయని, మొత్తం (1,61,264) ఆహార భద్రత కార్డులు ఉండగా, (4,95,294) మంది లబ్ధిదారులు ఉన్నారని వివరించారు. వీరందరికీ మొత్తం (3,151) మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సన్న బియ్యం రవాణాను, నూతన ఆహార భద్రత కార్డుల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీసీఎస్ఓ సరస్వతి, డీఎం సీఎస్ హాతీరామ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతికి మంత్రి పదవి కేటాయించాలి



నెక్కొండ ఏప్రిల్ 4 (ప్రజాజ్యోతి): నర్సంపేట ఎమ్మెల్యే సీనియర్ నేత ఏఐసీసీ సభ్యులు దొంతి మాధవరెడ్డి కి మంత్రి వర్గంలో చోటు కల్పించాలని నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ తిరుపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ అది నాయకత్వానికి విజ్ఞప్తి చేసారు.. తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వంలో మరో ఆరు మంత్రి పదవులను భర్తీ చేయాలని చూస్తున్న నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు రాజకీయ నిబద్ధతకు నిజాయితీకి నిదర్శనమైన నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి కి మంత్రి పదవి కేటాయించాలని.. 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఎన్నోవ్యయ ప్రయాసాలు ఒడిదుడుకులను అనుభవిస్తూ నర్సంపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని ఆయన అన్నారు..నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామ సర్పంచిగా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి సొసైటీ చైర్మన్ గా డిసిసిబి చైర్మన్ గా ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పనిచేసి పిసిసి సభ్యులుగా ఏఐసీసీ సభ్యులుగా పదవులు చేపట్టి నిబధత క్రమశిక్షణ కు మారుపేరుగా నిలిచి కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం అహర్నిశలు కష్టపడి రాష్ట్ర నాయకుడిగా గుర్తింపు పొంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ వారు చేపట్టిన పాదయాత్రలో చురుకైన పాత్ర పోషించి 2004 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల పొత్తులో భాగంగా నర్సంపేట టికెట్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంభంపాటి లక్ష్మారెడ్డికి టికెట్ కేటాయిస్తే లక్ష్మారెడ్డి గెలుపులో కీలక పాత్ర పోషించాడని 2009లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి కొద్ది తేడాతో ఓటమి చవి చూసినప్పటికీ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తూ వచ్చారని 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దొంతి మాధవరెడ్డి కి టికెట్ కేటాయించకుండా మోసం చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మరియు నియోజకవర్గ ప్రజల బలమైన కోరికతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఏకైక స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్రవ్యాప్తంగా దొంతి మాధవరెడ్డి ప్రభంజనం సృష్టించారని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేలు టిఆర్ఎస్ పార్టీలో చేరిన కూడ అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు స్వతంత్ర ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని టిఆర్ఎస్ పార్టీకి ఆహ్వానించినప్పటికీ మంత్రి పదవి ఇస్తామని కోట్ల రూపాయల కాంట్రాక్టులు ఆఫర్లు చేసిన ఆశపడకుండా కాంగ్రెస్ పార్టీని వీడకుండా మాతృ పార్టీపై ప్రేమతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో ఢిల్లీలో చేరి తన రాజకీయ నిబద్ధతను చాటుకోవడం జరిగిందని గుర్తు చేశారు..2014 నుండి 2018 వరకు ఎమ్మెల్యేగా నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి కష్టపడి పని చేస్తూ అప్పటి అధికార పార్టీ ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేసిన కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన గొప్ప నాయకుడు దొంతి మాధవరెడ్డి 2018 ఎన్నికల ముందు టీపీసీసీ అధ్యక్షులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రజా చైతన్య బస్సు యాత్రను ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ముందుండి నిర్వహిస్తూ ముందుకు నడపారన్న విషయాన్ని గుర్తు చేశారు 2018 ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓడిపోయినప్పటికీ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పార్టీ కోసం నిలబడే వ్యక్తిగా గుర్తింపు పొందిన నాయకుడని దాదాపు నర్సంపేట నియోజకవర్గం ఏర్పడి 45 ఏళ్ల చరిత్రలో చేతి గుర్తుపై గెలిచిన దాఖలాలు లేకపోగా మొదటిసారి నర్సంపేట గడ్డపై కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై గెలిచిన ఏకైక నాయకుడు దొంతి అని అన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ అధిష్టానం పార్టీలు ఫిరాయింపులు చేసిన వారికి కొత్తగా వివిధ పార్టీల నుండి పదవుల కోసం పార్టీలోకి వచ్చిన వారికి మంత్రి పదవులను ఇవ్వడం వరంగల్ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకుడిగా ఉండి కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని గుర్తించి మంత్రి పదవి ఇవ్వకుండా వరంగల్ ఉమ్మడి జిల్లా అదేవిధంగా నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను నిరాశకు గురి చేయడం సరికాదని వారు అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వంలో భర్తీ చేయనున్న మంత్రి పదవుల్లో అవకాశం కల్పిస్తే నిఖార్సయిన కాంగ్రెస్ నాయకుడికి గౌరవం దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు..అధికారంలో ఉన్నా లేకపోయినా కార్యకర్తలను పార్టీని కంటికిరెప్పలా కాపాడుకునే ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి మంత్రి పదవిని కట్టబెట్టి తగిన గౌరవం ఇవ్వాలని అన్నారు.. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి మంత్రి పదవి ఇచ్చి నర్సంపేటకు మంత్రి పదవి వస్తుందని ఎదురు చూస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు న్యాయం చేయాలని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు మండల ప్రజల పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామని మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ తిరుపతిరెడ్డి అన్నారు

## అంగన్వాడీ కాంపౌండ్ వాల్ ను ప్రారంభించిన రాజేష్ నాయక్



**కోడకండ్ల రూరల్, ఏప్రిల్ 04(ప్రజా జ్యోతి):** గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో స్థానిక ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి ముందుకు సాగుతున్నారని పాలకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్ అన్నారు. ఎమ్మెల్యే యశస్వినీ ఝాన్సీ రెడ్డి ల అదేనుసారం శుక్రవారం మండలంలోని మైదం చెరువు తండా గ్రామంలో ఎస్డిఎఫ్ నిధుల ద్వారా మంజూరైన అంగన్వాడీ కాంపౌండ్ వాల్ ప్రారంభించారు. గ్రామ పార్టీ అధ్యక్షులు సిద్దు,సీనియర్ నాయకులు, భీమానీ ,భీమా,రాఘవులు, హరిసింగ్,దేవ్ సింగ్ తో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంగశాయిపేటలో రాములోరి కళ్యాణానికి ఏర్పాట్లు పూర్తి


**- కరపత్రం ఆవిష్కరించిన కమిటీ సభ్యులు**



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 4 (ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గం 42వ డివిజన్ రంగశాయిపేటలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఈనెల 6న (ఆదివారం) జరుగు శ్రీ సీతారామల కళ్యాణం (శ్రీరామ నవమి) వేడుకలకు సంబంధించిన కరపత్రాలను ఉత్సవ కమిటీ సభ్యులు శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారామచంద్ర స్వామి కళ్యాణ ఉత్సవాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా కూర్చోవడానికి చలువ పందిళ్లు, విద్యుత్తు, లైటింగ్, ఫ్యాన్లు, త్రాగునీరు మొదలగు ఏర్పాట్లన్ని పూర్తి అయ్యాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ జానకి రాముల కళ్యాణాన్ని కనులారా వీక్షించి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఆలయ స్థలదాతలు, ఫౌండర్ ట్రస్టీ చైర్మన్ పులిగిల్ల వెంకట రామ నరసింహ శాస్త్రి, స్థానిక కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, పీఏసీఎస్ చైర్మన్ కేడల జనార్దన్, ఆలయ అర్చకులు శ్రీధరాచార్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, రామాలయ భజన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- ఉచిత సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు పంపిణీ చేసిన తహసీల్దార్ శ్రీనివాస్**



**రాయపర్తి, ఏప్రిల్ 4 ,ప్రజా జ్యోతి**

వరంగల్: రాయపర్తి మండలం జగన్నాథపల్లి గ్రామంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం ఉచిత సన్న భియ్యం పంపిణీ కార్యక్రమం శుక్రవారం జగన్నాథపల్లి రేషన్ షాప్ లో ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ధనికులకే కాదు పేదలకు కుడా సన్న బియ్యం, పౌష్టికహాహారం అందించాలని ముఖ్య ఉద్దేశంతో రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారునీ కి ప్రజా ప్రభుత్వ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అధికారులతో కలిసి ప్రారంభించి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి రాయపర్తి మండల తహసీల్దార్ ముల్కనూర్ శ్రీనివాస్ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ ఈ యొక్క కార్యక్రమంలో గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నంగునూరి అశోక్ మాజీ సర్పంచ్ బద్దం రంగా రెడ్డి తాజా మాజీ ఉప సర్పంచ్ బద్దం గంగ లక్ష్మి గ్రామ మహిళ అధ్యక్షులు బద్దం సృజన గ్రామ యూత్ అధ్యక్షులు కందుకూరి కృష్ణ సత్తూరి. నాగరాజు మద్దెల యాకయ్య గుగులోత్ మంగులాల్ మండల నాయకులు, గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మౌంటైనింగ్ క్యాంపుకు ఎల్ బి కళాశాల విద్యార్థులు



**వరంగల్, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి):** జాతీయ మౌంటైనింగ్ క్యాంపుకు ఎల్ బి కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. స్థానిక లాల్ బహుదూర్ కళాశాల ఎన్సిసి ఆర్మీ పదవ తెలంగాణ బెటాలియన్ వరంగల్ గ్రూపు నుండి ఐదుగురు ఎన్సిసి కేడెట్ జాతీయ మౌంటైనింగ్ క్యాంపుకు వెళ్లినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ డి హెచ్ రావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఉత్తరాఖండ్ రాష్ట్రం కూల్ మనాలి మౌంటైనింగ్ కు ఐదుగురు తమ కళాశాల నుండి పాల్గొంటున్నందుకు సంతోషం వ్యక్తపరిచారు. కోట భాగ్యలక్ష్మి జూనియర్ అండ్ ఆఫీసర్, శివాని ఆర్ ఎ,బి సాయి గణేష్ రఘు , యండి. సోహెల్ , బి కౌశిక్ ఐదుగురు వెళ్ళినట్లు వీరు ఏడో తేదీ నుండి 20 ఏప్రిల్ తిరిగి వరంగల్ కు వస్తారని మీరు ఎల్లుండి ఉదయం కూల్ మనాలి లో పాల్గొంటారని దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన మౌంటైనింగ్ మంచు కొండలతో ఉండే అందాల పర్వతహారోనకు తమ కళాశాల నుండి పాల్గొంటున్న వారిని అభినందించారు. రాష్ట్రానికి, జిల్లాకు, కళాశాలకు మంచి ప్రతిభతో మొదటి స్థానం సంపాదించి పేరు తేవాలని వారిని అభినందించారు. కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ భాగ్య నారాయణ, సెక్రెటరీ ఎన్ .వినయ్ కుమార్ ఉస్మానియా గ్రాడ్యుయేట్ అసోసియేషన్ ,ఎగ్జిబిషన్ సొసైటీ హైదరాబాద్ వారు విద్యార్థులను అభినందించారు మరియు ఈ కార్యక్రమంలో కెప్టెన్ డాక్టర్ ఎం. సదానందం కాడెట్స్ పాల్గొన్నారు.

## అకాల వర్షంతో పంటలు నష్టం

**-ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి**

**-సూడి కృష్ణారెడ్డి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు**



**వెంకటాపురం,ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం గ్యానం వాసు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సూడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. గురువారం కురిసిన భారీ వర్షానికి ములుగు జిల్లాలో వందలాది ఎకరాలలో మామిడి తోటల్లో పూత,పిందె రాలిపోయి భారీ నష్టం జరిగిందని,అంతే కాకుండా కల్లాలో ఆరబోసిన మిర్చి తడిసి పోయిందని అన్నారు. వడగండ్ల వాన పడి పంట కొచ్చిన వరి పంట పూర్తిగా దెబ్బతిన్నదని,జిల్లాలో వేలాది ఎకరాల్లో కోసి ఆరబోసిన మిర్చి తడిసిపోయిందని,అసలే ధరలు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారవి పేర్కొన్నారు. వెంటనే వ్యవసాయశాఖ,ఆర్టికల్చర్ శాఖ సర్వేలు నిర్వహించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రైతులు వరికి ఎకరాకు 30 వేల పెట్టుబడి మిర్చికి ఎకరాకు మూడు లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి ఇబ్బంది పడుతున్నారని,ఇలాంటి పరిస్థితుల్లో భారీ వర్షాలు రైతుల్ని ములిగే నక్కపై తాటికాయ పడ్డ పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ప్రభుత్వం సర్వే చేసి రైతులను ఆదుకోవాలని లేని ఎడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివరావు,జిల్లా కార్యదర్శి సభ్యులు తుమ్మల వెంకట్ రెడ్డి,ఎండి దావూద్,పొదిళ్ల చిట్టిబాబు,కొప్పుల రఘుపతి,జిల్లా కమిటీ సభ్యులు వంక రాములు,కట్ల నర్సింహ చారి,తీగల ఆదిరెడ్డి,గొంది రాజేష్ దుర్గి చిరంజీవి,జజ్జరి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు



**గణపురంఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి):** గణపురం మండల కేంద్రానికి చెందిన తిక్క రాణి ,సంపత్ ల కుమార్తె నూతన వస్త్ర, ఫల పుష్పాలంకరణ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొని చిన్నారి లితపస్వి" ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోతే కర్ణాకర్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి,మాజీ సర్పంచ్ కట్ల శంకర్, నాయకులు బత్తిని శివశంకర్ గౌడ్, తంగళ్లపల్లి వెంకన్న, తదితరులు పాల్గోన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



**గణపురం ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి):** గణపురం మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిక్క రాణి సంపత్ కూతురు తపస్వి నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన భూపాలపల్లి గౌరవ శాసనస భ్యులు గండ్ర సత్యనారాయణ రావు గారు వారి వెంట మాజీ వైస్ ఎంపీపీ వీడిదినేని అశోక్ పిఏసిఎస్ చైర్మన్ కుమార్ చోటే మియా మాజీ సర్పంచ్ మోటపోతుల శివశంకర్ మామిళ్ల మల్లికార్జున్ చందర్ గౌడ్ గుర్రం సదానందం కృష్ణ పోషాల మహేష్ తిక్క రాధాకృష్ణ ఓధాకర్ ఆలూరి మొగిలి గణపురం మండలం ప్రజా ప్రతినిధులు నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం

**- జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగేందర్ రెడ్డి,మండల అధ్యక్షులు పెండ్లి రఘువీర్ రెడ్డి**

**- పలు గ్రామాల్లో జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమం**



**మరిపెడ,ఏప్రిల్04(ప్రజాజ్యోతి):** భారతీయులు అత్యంత పవిత్రమైనదిగా,ప్రపంచం లోనే గొప్పదిగా భావించే రాజ్యాంగాన్ని పరిరక్షించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగేందర్ రెడ్డి, మరిపెడ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు షేక్. తాజుద్దీన్ అన్నారు. ఏఐసిసి పిలుపులో భాగంగా ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మరిపెడ మండలంలోని పాంబండతండా,వెంకంపాడ్, రేఖ్యాతండా,రూప్సింగ్ తండా, చింతలగడ్డతండా,రెడ్డితండా, బావోజిగూడెం, కొత్తూరు,చిల్లంచర్ల,రాంపూరం గ్రామాలలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించి సందేశాన్ని ప్రజలకు వివరించారు. ముందుగా మహాత్మాగాంధీ,బిఆం . అంబేద్కర్, రాజ్యాంగం చిత్రపటాలను చేత బూని గ్రామాల్లో పర్యటించి జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదాలు,ప్రతిజ్ఞ నిర్వహించారు. శాంతి అహింసలను మూల సూత్రాలుగా బోధించిన మహాత్ముడి స్పూర్తిగా ,అందరికి సమాన హక్కులు కల్పించిన బిఆర్. అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తూ రాజ్యాంగాన్ని గౌరవించుకుంటూ కాపాడుకుందామన్నారు. ఆయా గ్రామాల్లో లబ్ధిదార లకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవినాయక్,కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దబోయిన ఐలమల్లు, నాయకులు షేక్. అఫ్జల్,కొండం దశరథం, గండి వీరభద్రం, సోమన్న గౌడ్,దిగజర్ల పట్టాబీ, యూత్ మండల అధ్యక్షుడు బానోత్ నరేష్ నాయక్,ఉపాధ్యక్షుడు జాటోత్ సురేష్ నాయక్,నాయకులు రెడ్డి,తొట్టి గౌతమ్,పాక శరత్,వల్లపు కొండయ్య,అల్వాల శ్రీనివాస్,బోడ రవి,ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో విద్యసామర్థ్యాల పెంపుకు ఉపాధ్యాయులు కృషిచేయాలి

-రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఎంఈఓ ఉరుకొండ ఉప్పలయ్య



**గణపురం ఏప్రిల్, 4(ప్రజాజ్యోతి):**
విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల్లో విద్య సామర్థ్యాల పెంపుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి ఊరుకొండ ఉప్పలయ్య అన్నారు. పదోన్నతి పొందిన ఫిజికల్ డైరెక్టర్లకు స్కూల్ అసిస్టెంట్ సోషల్ స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ సబ్జెక్టులలో పదో న్నతులు పొందిన ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ ఏ.ఎం.ఓ కాగితపు లక్ష్మణ్ సారథ్యంలో గణపురం మండల విద్యాధికారి ఉరుగొండ ఉప్పలయ్య కోర్సు కోఆర్డినేటర్ గా గణపురం ఉన్నత పాఠశాలలో రెండు రోజులపాటు ఎస్సీఈఆర్టీ సౌజన్యం తో ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ సబ్జెక్టులో డిఆర్పీలుగా సిరంగి రమేష్ ఫిజికల్ డైరెక్టర్ జెడ్ పి హెచ్ ఎస్ మహాదేవపూర్ సూదం సాంబమూర్తి ఫిజికల్ డైరెక్టర్ జెడ్ పి హెచ్ ఎస్ చిట్యాల, డిఆర్పీలుగా స్కూల్ అసిస్టెంట్ సోషల్ విభాగంలో ప్రవీణ్ కుమార్ జెడ్.పి.హెచ్.ఎస్ నైన్ పాక సురేష్ కుమార్ జడ్పీహెచ్ఎస్ మడతపల్లి డిఆర్పీలుగా స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ విభాగంలో జి వీరన్న జడ్పీహెచ్ఎస్ ధర్మరావుపేట బాలశౌరి రెడ్డి జడ్పీహెచ్ఎస్ జంగేడు డిఆర్పీలుగా జయశంకర్ భూపాల పల్లి జిల్లాలో పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు సబ్జెక్టులో నూతన గా వచ్చిన మార్పులను విద్యార్థులకు సులభరీతిలో అర్థమయ్యేలా మెలకువలను రెండు రోజుల పాటు వివరించారు. ఫిజికల్ డైరెక్టర్ జిల్లా డిఆర్పి సూదం సాంబమూర్తి మాట్లా డుతూ వివిధ క్రీడల్లో వచ్చిన నూతన సూత్రాలను నూతన క్రీడ మెలకు వలను పదోన్నతి పొందిన ఉపాధ్యా యులందరికీ ఎస్సీఈఆర్టీ వారు రూపొందించిన సిలబస్ ప్రకారం ఈ రెండు రోజులు సావధానంగా చెప్పడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ డి ఆర్ పి సిరంగి రమేష్ జిల్లా డివైస్ ఓ చిద్ర రఘు గణపురం ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయు లు భరత్ కుమార్ గట్టి కొప్పుల సురేష్ కుమార్ జైపాల్ గుండెల్లి రాజయ్య నూకల లింగయ్య కోసరి సరిత ప్రసాద్ సరస్వతి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఉమా మహేశ్వర ఆలయంలో సీతారాముల కళ్యాణ పత్రిక పూజ కార్యక్రమం



**గణపురం ఏప్రిల్, 4(ప్రజాజ్యోతి):**
శ్రీరామనవమి సందర్భంగా ఈరోజు ధర్మారావు పేట గ్రామం శివాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రిక స్వామి వారి దగ్గర పెట్టి పూజించి కళ్యాణ పత్రికను శ్రీ ఉమామహేశ్వర సేవా సమితి అధ్యక్షతన ఆవిష్కరణ చేయడం జరిగింది ప్రతి సంవత్సరం శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలు అత్యంత వైభవోపేతంగా ధర్మారావు పేట గ్రామంలో జరుగుతున్నవి ప్రతి సంవత్సరము లాగానే ఈ సంవత్సరం కూడా శ్రీలంక శ్రీనివాస్ శర్మ గారి సౌజన్యంతో శ్రీ ఉమామహేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు జరుగుతున్నాయని ఉమామహేశ్వర సేవా సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు.. కళ్యాణ పత్రికలు ఆవిష్కరించి ప్రతి ఇంటికి సేవా సమితి సభ్యులు అందించడం జరిగిందని వారన్నారు ఈ కార్యక్రమంలో ఆకుల రవీందర్ దూలం శంకర్ ఆకుల దామోదర్ బెణికి రాజేందర్ పనికిల శివకృష్ణ సింగం రాజవీరు కేతిరెడ్డి ఆదిరెడ్డి రైతు ఓదెలు ఇంద్ల మొగిలి పనికిల వసంత ఆకుల సుజాత ఇంద్ల ఉమా తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

-పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరాలి
-బిజెపి పార్టీ పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని అనగదొక్కాలని చూస్తోంది
-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్,కామిడీ శ్రీనివాసరెడ్డి



**టేకుమట్ల ,ఏప్రిల్ , 4(ప్రజాజ్యోతి):**
రాజ్యాంగ పరిరక్షణ ధేయంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభమైన జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో రెండవ రోజు టేకుమట్ల మండలంలోని వెలిశాలలో ప్రారంభమై పంగిడిపల్లి వరకు కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్,మండల ఇంచార్జికామిడి శ్రీనివాసరెడ్డి లు హాజరైనారు. వారు మాట్లాడుతూ, భారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తు న్నామన్నారు. నేడు పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని,ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యం అన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు,అంబెడ్కర్, గాంధీ,పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు .అమిత్ షా అంబెడ్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని కోరారు. భారతదేశంలో స్వతంత్ర పోరాటంలో గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను,దేశ అభివృద్ధికి వారు వేసిన పునాది లను ఈ దేశ ప్రజలు ఎన్నటికీ మరిచిపోరని ,స్వతంత్ర పోరాటంలో ఈ దేశానికి పునాదులు వేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల పోరాట మే ఉంది తప్ప బిజెపి, ఆర్ఎస్ఎస్ నాయకుల పాత్రలు లేదని వారు గుర్తు చేశారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ ప్రజల హక్కులను కాలరాస్తూ బడుగు బలహీన మైనారిటీ వర్గాలకు అందాల్సిన ఫలాలు అందకుండా చేస్తూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతూ దేశాన్ని ఆగం చేస్తున్న సందర్భంలో దేశ స్వాతంత్రంలో ప్రపంచ పటంలో భారతదేశాన్ని గర్వంగా నిలబెట్టిన కాంగ్రెస్ పార్టీ వారసులుగా దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత మన పైన ఉందని వారు అన్నారు.. భారత దేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ,తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో.జిల్లా ప్రధాన కార్యదర్శులు మండల ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు యువజన కాంగ్రెస్ జిల్లానాయ కులు.మాజీ ప్రజాప్రతినిధులు .మండల నాయకులు.మహిళ కాంగ్రెస్ అధ్యక్షులు. అధ్యక్షులు మండల నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు. వెలిశాల పంగిడిపల్లె గ్రామ ప్రజలు.పాల్గొన్నారు.

## వడ్లకొండలో కొలువుదీరిన శ్రీ సీతారామచంద్ర స్వామి

-భక్తులు ఆసక్తిగా చూసిన ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం



**పర్వతగిరి, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి)**
పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామంలో శ్రీ రంగనాయకుల స్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవాలయం, శ్రీ సీతా రామచంద్ర స్వామి, హనుమాన్, లక్ష్మణ, గణపతి, శివలింగ, నందీశ్వర, నాగేంద్ర స్వామి, నవగ్రహ విగ్రహాలతో పాటు కీర్తి ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం శుక్రవారం విజయవంతంగా ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు, వందలాది మంది భక్తుల సహకారంతో శ్రీ సీతా రామచంద్ర స్వామి నూతన ఆలయాన్ని పూర్తి చేసుకొని, ఈనెల 2వ తేదీ నుండి హోమాలు నిర్వహిస్తూ శుక్రవారం వరకు వేద బ్రాహ్మణులచే అశేష భక్త జనం ఆశీస్సులతో విగ్రహాల ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. స్థానికులతో పాటు చుట్టుపక్క గ్రామస్తులు పాల్గొని విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలను రామస్మరణంతో భక్తిశ్రద్ధలతో తిలకించారు. అనంతరం గుడి నిర్మాణం చేసిన మేస్త్రీలను నూతన వస్త్రాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి పోలీస్, విద్యుత్తు, పంచాయతీరాజ్ తదితర శాఖల వారు సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అమడగాని రాజు యాదవ్, మాజీ ఎంపీటీసీ అత్తి రేవతి కుమార్, నూతన దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామ పంచాయతీ సెక్రటరీ సుమలత, భక్తజనం, గ్రామస్తులు వారి బంధు మిత్రులు, స్థానిక గ్రామపంచాయతీ సిబ్బంది తోపాటు రోళ్లకల్, నారాయణ పురం గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల ఆశయాలను కొనసాగించేలా పోరాడుదాం

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్



**భూపాలపల్లి బ్యూరో ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి)**
మహదేవపూర్ మండలంలోని కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టిపిసిసి ఆదేశాల మేరకు మహనీయుల చిత్రపటా లకు పూలమాలలు వేస్తూ వివిధ గ్రామాల్లో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ ఈ యొక్క సందేశం గ్రామాలలో వివరిస్తూ కార్యక్రమాలను కార్యక్రమాలని నిర్వహించారు. మహాత్మాగాంధీ అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవించుకుందామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్, ప్రధాన కార్యదర్శి చేకుర్తి శంకరయ్య, బీసీ సెల్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, యూత్ కాంగ్రెస్, మహిళ కాంగ్రెస్ , పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ నలంద పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



**తొర్రూరు, ఏప్రిల్ 4 ( ప్రజా జ్యోతి)**
తొర్రూర్ పట్టణంలోని శ్రీ నలంద పాఠశాలలో శుక్రవారం ఘనంగా 5వ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్ గ్రాడ్యుయేషన్ డే అనేది విద్యార్థులకు ఒక మరుపురాని జ్ఞాపకంగా ఉంటుందని అదేవిధంగా వాళ్లు ఇప్పటివరకు ప్రైమరీ విద్యను అభ్యసించి ఉన్నత తరగతికి వెళ్లడం జరుగుతుంది. కాబట్టి పిల్లలకు ఈ గ్రాడ్యుయేషన్ డే ఏర్పాటు చేయడం జరిగింది. ఈ గ్రాడ్యుయేషన్ డే అనేది సహజంగా డిగ్రీ పట్టా పొందిన వారికి ఏర్పాటు చేస్తారు కానీ శ్రీ నలంద పాఠశాలలో విద్యార్థులకు ఈ గ్రాడ్యుయేషన్ అనేది యూకేజీ నుంచి ఒకటవ తరగతి వెళ్లే విద్యార్థులకు అదేవిధంగా ఐదవ తరగతి నుండి ఆరవ తరగతి వెళ్లే విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఒక మరువ రాని అనుభవంగా ఉండాలని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, పాఠశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, డిజిఎం చేతన్, ఏజీఎం పద్మాకర్, జెడిసి శివ కోటేశ్వరరావు, అకాడమిక్ డీన్ యాకన్న, ప్రైమరీ కోఆర్డినేటర్ అశ్విని, ప్రైమరీ ఇంచార్జ్ పుష్ప, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ శ్వేతారెడ్డి, ఉపాధ్యాయ బృందం, తల్లిదం డ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వాదించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు



**టేకుమట్ల ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి):**
మండలంలోని రామ కృష్ణాపూర్(టి) గ్రామ వాస్తవ్యులు రంజిత్ గౌడ్ కుమార్తెల నూతన ఫల పుష్ప వస్త్ర అలంకరణ కార్యక్రమం లో పాల్గొన్ని చిన్నారులను ఆశీర్వదించి చిరు కానుక అందించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు టేకుమట్ల మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు,బందెల నరేష్,ఇండ్ల మల్లేష్,మూత ఐలయ్య,రాజు,బొమ్మ రవి, తదితరులుపాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తిలో పాశం సంజీవ రెడ్డి సేవలు మరువలేనివి

-జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్



**గణపురం ఏప్రిల్ , 4(ప్రజాజ్యోతి):**
ఉపాధ్యాయ వృత్తిలో పాశం సంజీవ రెడ్డి సేవలు మరువలేనివని జిల్లా విద్యాధికారి ఎం రాజేందర్ అన్నారు గణపురం మండలం చెల్పూర్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల రెండు రోజుల శిక్షణ లో భాగంగా ఈ నెల పదవీ విరమణ పొందుతున్న మహా ముత్తారం మండలవిద్యాధికారి ములుగు పల్లి ఉన్నత పాఠశాల హెచ్ ఎం పాశం సంజీవ రెడ్డి ని జిల్లా జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీ ఈ ఓ మాట్లాడుతూ అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని ఈ వృత్తిలో ఉన్న గౌరవం మరే వృత్తిలో లేదన్నారు సుదీర్ఘ కాలం పాటు వివిధ పాఠశాలల్లో అంకితభావంతో పనిచేసి ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన ఘనతవారికి కి దక్కుతుందని అన్నారు వారికి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు సేవా భావం తో పని చేసి వారు చేసిన పాఠశాల ల్లో స్కూల్ కాంప్లెక్షు లోని పాఠశాల ల అభివృద్ధి కోసం విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎన్నో సేవలు చేశారని వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటితరం ఉపాధ్యాయులు పనిచేయలన్నారు మండల విద్యాధికారిగా జిల్లా స్థాయిలో గుర్తింపు పొందారని అన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా మానిటరింగ్ అధికారి లక్ష్మన్ భూపాల్ పల్లి విద్యాధికారి దేవా నాయక్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అశోక్ అన్న పూర్ణ శైలజ రాజు లక్ష్మణ్ బాబు ప్రకాష్ అశోక్ ప్రసాద్ పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆకలి తీర్చుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**భూపాలపల్లి బ్యూరో ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం సబ్ డివిజన్ వేదికగా ఐదు మండలాలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఇందులో భాగంగా కొండపర్తి పద్మకు సన్న బియ్యం అందించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.
రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజలకు అండగా ఉంటూ అందరూ తినే సన్న బియ్యంను పంపిణీ చేస్తూ పేద ప్రజల ఆకలి తీర్చడమే మా ప్రభుత్వ యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. దేశంలోనే ఎక్కడ లేని పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నామని ఇలాంటి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయని మా ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తుందని తెలిపారు. రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మాయాంగ్ సింగ్, పౌరసరఫారల అధికారి శ్రీనాథ్, డిఎం రాములు, మండల ప్రత్యేక అధికారి ఆర్డీవో నరేష్ అధికారులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

-జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



**జనగామ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి) :** ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సూచించారు. శుక్రవారం, జిల్లా కేంద్రంలోని పురపాలిక కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సందర్శించి, ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణపై ఆకస్మిక తనిఖీ చేసి, సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ లేఅవుట్ క్రమబద్ధీకరణకు సంబంధించిన ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అప్రోచ్ రోడ్, ప్లాట్ల మధ్య రోడ్లు సరిగా ఉండేలా పరిశీలించాలన్నారు. పట్టణ ప్రణాళిక అధికారులు ముందుగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల సంబంధిత భూములను గుర్తించాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యటించి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే తల్లిబిడ్డల ఆరోగ్యం పదిలం

-అంగన్వాడీ టీచర్ భాషిపంగు ఉమారాణి
-నీలికుర్తి సెక్టార్ రేఖ్యాతండా అంగన్వాడి సెంటర్ లో గర్భిణీ ఆహ్వాన కార్యక్రమం



**మరిపెడ,ఏప్రిల్04(ప్రజాజ్యోతి)**
పోషకాహారంతోనే తల్లి బిడ్డల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని అంగన్వాడి టీచర్ బాషిపంగు ఉమారాణి అన్నారు. శుక్రవారం మరిపెడ మండలం నీలికుర్తి సెక్టార్ లోని రేఖ్యా తండా అంగన్వాడి సెంటర్ లో గర్భిణీ ఆహ్వాన కార్యక్రమం నిర్వహించి పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే లాభాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉమారాణి మాట్లాడుతూ బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలంటే పోషకాహారంతోనే సాధ్యమన్నారు. పోషక విలువలతో కూడిన ఆహారాన్ని స్వీకరించడం వల్లనే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యవంతులుగా ఉండాలని సూచించారు. పౌష్టికాహారంతోనే మహిళల్లో, పిల్లల్లో రక్తహీనత బెడద తగ్గుతుందని అన్నారు. గర్భిణీలు బాలింతలు పోషక విలువలు అధికంగా ఉండే పాలు, గుడ్లు, పప్పు దినుసులు, తాజా ఆకుకూర లు, పండ్లు, చిరుధాన్యాలు తదితర వాటిని ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడి సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ బి. కైక ఆయా గంసి, చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే పేదల ప్రభుత్వం

-సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకం
-స్తానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ను బలపర్చాలి
-ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్



**మరిపెడ,ఏప్రిల్04(ప్రజాజ్యోతి)**
కాంగ్రెస్ పాలనలోకి వచ్చాకే నిజమైన పేదలకు సంక్షేమాలు సక్రమంగా అందుతున్నాయని, గత పదేళ్లలో నాయకులు పేద ప్రజలను మాయమాటలు చెప్పి మోసగించారని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. తాను ఎన్నికైన ఏడాదిలోనే డోర్నకల్ నియోజకవర్గం లోని గ్రామాలకు సుమారు రూ. 150కోట్ల అభివృద్ధి పనులు తీసుకొచ్చానని అన్నారు. శుక్రవారం ఆయన మరిపెడ మునిసిపాలిటీలోని 11వ వార్డులో డీలర్ రవికాంత్ షాపులో, తాళ్ల ఊకల్ కొంపెల్లి వెంకట్ రెడ్డి డీలర్ షాపులో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పార్టీలకి అతీతంగా బడా నాయకులకు మాత్రమే సంక్షేమ పథకాలు చెందాయని, బడుగు బలహీన వర్గాలకి సంక్షేమ పథకం అందించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వంవిఫలమైందన్నారు. పదేళ్లు పాలించిన నాటి ప్రభుత్వం కేవలం 2250 ఇల్లు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ లో ఇచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే ఏడాదిలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు స్పష్టం చేశారు. ప్రతి పేదవాడికి కార్పొరేటర్ స్థాయిలో వైద్యం అందించడానికి ఆరోగ్య శ్రీ పథకం అమలు చేశామని, అదేవిధంగా చరిత్రలో నిలిచిపోయే విధంగా నేడు నాలుగో హామీలు అమలు చేశామన్నారు. గతంలో ప్రచార ఆర్భాటాల పేరుతో శంకుస్థాపనలు చేసిన నాయకుడు కనీసం ఫైనాన్స్ క్లియరెన్స్ కూడా తేలేదని, దీంతో అవి పూర్తిగా రద్దు కాగా మళ్లీ తాను ఎన్నికైయ్యాక వాటన్నిటికి తిరిగి ఫైనాన్స్ క్లియరెన్స్ తీసుకురావటం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో డోర్నకల్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి తీరతామన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆశీస్సులతో ఎల్లప్పుడు వారి శ్రేయస్సు కోరుతూ ముందుకు సాగుతాన న్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిషలు పాటు పడుదున్న కాంగ్రెస్ పార్టీని వచ్చే అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బలపర్చాలని, తద్వార మరింత అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. గ్రామాల్లో సర్పంచులను ఏకగ్రీవాలు చేసుకోవాలని, ఎన్నికల కోసం ఖర్చు పెట్టె ప్రతి పైసాను ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆయా గ్రామాల అభివృద్ధి పనులకు కేటాయించాలని సూచించారు. రానున్న కాలంలో పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని సంక్షేమాలు అందిస్తుందోన్నారు. సన్నబియ్యం పంపిణీ దేశంలోనే ఒక చారిత్రక ఘట్టం అన్నారు. మరిపెడ మునిసిపాలిటీలో ఓ లబ్ధిదారుడికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ రూ. 2.50లక్షల చెక్కున్న అందించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చాపల యాదగిరి రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యువ నాయకులు నూకల అభినవ్ రెడ్డి, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పెదబోయిన ఐలమలు ,,జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్, మైనార్టీ నాయకులు షేక్ అఫ్జల్, మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్, మండల నాయకులు మెంచు అశోక్, వీసారపు శ్రీపాల్ రెడ్డి, బోర గంగయ్య, కొందం దశరథ, గంధసిరి భిక్షపతి, గండి వీరభద్రం, అలువాల ఉపేందర్, మచ్చ మురళి , శ్రీనివాస్ , చైర్మెన్ నందారపు నగేష్, బానోతు నరేష్, జాటోతు సురేష్, కారంపుడి ఉపేందర్, దేవరశెట్టి లక్ష్మినారయణ, అఫ్సర్, గంధసిరి కృష్ణమూర్తి, భిక్షం, గుండగాని వెంకన్న, సోమన్న గౌడ్, పాల్గొన్నారు.

## ఊరూరా సంబరాలు చేస్తుంటే జీర్ణించుకోలేక విమర్శలా



**చెన్నారావుపేట ఏప్రిల్ 04( ప్రజా జ్యోతి)**
ఊరూరా సంబరాలు చేస్తుంటే జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ గ్రామ అధ్యక్షు డు గూడ మహేందర్ అన్నారు.. రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేద కుటుం బాలకు రేషన్ సన్నబియ్యం పంపిణీ చేస్తుంటే కొంత మంది బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక ప్రభుత్వం మీద బురద జల్లి రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తు న్నారని ఖాదర్ పేట కాం గ్రెస్ గ్రామ అధ్యక్షుడు గూడ మహేందర్ అన్నారు. 10 ఏళ్ళు అధికారంలో ఉండి మాయ మాటలు చెప్పి అధికారంలో కొనసాగిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని కానీ ప్రజా పాలన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్కటిగా నెరవేర్చు కుంటు పేద ప్రజలకు ప్రభు త్వ పథకాలను ఇస్తుంటే ఓర్వ లేక విమర్శలు చేయడం తగదని అన్నా రు. మా గ్రామంలో ఇప్పటి వరకు 30 క్వింటాల్ బియ్యం పంపిణీ జరిగిందని ఇంకా దా దాపు 45 ఖ్వింటల్ ల బియ్యం రావాల్సి ఉందని ఓపిక లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ పా లనలో ఎన్నో హామీలను విస్మరించిన ఘనత బి ఆర్ ఎస్ ప్రభుత్వానికే దక్కుతు ందని అన్నారు. . హామీల ను నెరవేర్చకనే కేసీఆర్ ని ఫార్మ్ హౌస్ లో కూర్చో పెట్టారని అన్నారు.

## నేడు గణపురంలో 11 కె.వి కె.వి విద్యుత్ అంతరాయం

**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 04**
గణపురం మండల కేంద్రంలో శనివారం రోజున 11కేవీ ఘనపూర్ టౌన్ ఫీడర్ లో విద్యుత్ లైన్ మరమత్తుల చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం జరుగు తున్నాయి, కావున ఉదయం 08:00 గంటల నుండి మధ్యానం 12:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం జరుగును, కావున అట్టి ఫిడర్ పరిది లోని విద్యుత్ వినియోగ దారులు సహకరించగలరని విద్యుత్ ఏఈ వెంకటరమణ కోరారు.

## నిరంతరం గ్రామాలలో పెట్రోలింగ్ నిర్వహించాలి



**శాయంపేట, ఏప్రిల్04(ప్రజాజ్యోతి):**
నేరాల నియంత్రణ కోసం పోలీసులు నిరంతరం గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అన్నారు. శుక్రవారం ఆయన శాయంపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సీఐ రంజిత్ రావు, ఎస్సై పరమేష్ ను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదు కాబడుతున్నాయి, అడిగి తెలుసుకున్నారు. ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్‌వారిగా సిబ్బంది నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితిగతులను సంబంధిత సెక్టార్ సిబ్బంది గురించి తెలుసుకున్నారు. స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను తెలుసుకున్నారు. నేరాల నియంత్రణకై పోలీస్ అధికారులకు పలుసూచనలు చేశారు. వారి వెంట ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, పరకాల ఏసీపీ సతీష్ బాబు ఉన్నారు. 44

## నూతన దంపతులకు ఆశీర్వాదం అందించిన మండల అధ్యక్షుడు భూక్యా గోపాల్ నాయక్



**చెన్నారావుపేట: ఏప్రిల్04( ప్రజా జ్యోతి):**
చెన్నారావుపేట మండలం శంకరం తండాకి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పాపయ్య నాయక్-పూర్ణ దంపతుల కుమారుడు రమేష్-శిరీష ల వివాహ రిసెప్షన్ వేడుక మరియు శంకరం తండా మాజీ వార్డు సభ్యులు శోభ్యా నీలమ్మ కుమారుడు భూక్య వెంకన్న రజిత ల వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరైన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ కాంగ్రెస్ నాయకుల తో కలిసి నవ దంపతులను ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్ మాజీ సర్పంచ్ భద్రు నాయక్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ గ్రామ కాంగ్రెస్ అద్యక్షులు హనుమ నాయక్ వట్టే తిరుపతి రెడ్డి వట్టే శ్రీనివాస్ రెడ్డి దామోదర్ లింగ మూర్తి రవినాయక్ గుగులోత్ నాని రాజు శివ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు వరం సన్నబియ్యం పథకం

**-కాంగ్రెస్ పార్టీ నాయకులు.**



**రాయపర్తి ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి**
పాలకుర్తి నియోజకవర్గ యశశ్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం రాయపర్తి మండలంలోని,ఊకల్ గ్రామంలోతెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాని అధికారులతో పాటు ముఖ్యఅతిథిగా పాల్గొని టెంకాయ కొట్టి ప్రారంభించిన మండల ముఖ్య నాయకులు రాయపర్తి పట్టణ పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ కుంట రమేష్రాయపర్తి మండలంలోని,గట్టికల్ గ్రామం లోతెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్ని టెంకాయ కొట్టి ప్రారంభించిన రాయపర్తి మండలం తహసిల్దార్ ఎం శ్రీనివాస్సన్న బియ్యం పంపిణీ చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు ధన్యవాదాలు తెలుపుతున్నారు,రానున్న రోజుల్లో కూడా ప్రభుత్వాన్ని ఈ పథకాన్ని కొనసాగించాలి అని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. రాయపర్తి మండలం తహసిల్దార్ ఎం శ్రీనివాస్, కుంట రమేష్, ఆకుల సురేంద రావు, ఎండి నయీమ్, కాంచనపల్లి వనజరాణి, పాల్వంచ కోటేశ్వరరావు, రఫిక్, ఊకల్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బూడిద రవి,గట్టికల్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మెరుగు సంతోష్, మరియు స్థానిక ప్రజలు లబ్ధిదారులు పాల్గొన్నారు. 5

## మర్యాదపూర్వకంగా డిసివోను కలిసిన పిఏసియస్ వైస్ చైర్మన్,



**శాయంపేట ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి :** హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి నూతన డిసిఓ గా బాధ్యతలు చేపట్టిన బొక్కసంజీవరెడ్డిని శుక్రవారం శాయంపేట పిఎసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా శాయంపేట పిఎసిఎస్ సంఘానికి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరడం జరిగిందని దానికి వారు సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు.

# నాగుర్ల వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకార మహోత్సవం

- ది ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక
- ప్రధాన కార్యదర్శిగా గౌరిశెట్టి నాగరాజు కోశాధికారిగా నరసింహారెడ్డి
- హర్షం వ్యక్తం చేసిన సభ్యులు కృతజ్ఞతలు తెలిపిన నాగుర్ల





**హనుమకొండఏప్రిల్ 4 ( ప్రజా జ్యోతి ):**
ది ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నాగుర్ల వెంకటేశ్వర్లు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వరంగల్ పట్టణ కేంద్రం లోని శివనగర్ లో సమావేశమైన కార్యక్రమంలో అధ్యక్షుడిగా నాగుర్ల వెంకటేశ్వ ర్లు ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగింది. ఎన్నికల అథారిటీ చైర్మన్ సత్యనారా యణ రెడ్డి, సభ్యులు సదానందం, వెంకట్రావు అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి గౌరీశెట్టి నాగరాజు కోశాధికారి బొద్దిరెడ్డి నరసింహారెడ్డి తో ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కమిటీని ఘనంగా సన్మానిం చారు. నూతన అధ్యక్షుడు వెంకటే శ్వర్లు మాట్లాడుతూ తనపై నమ్మక ంతో ఈ పదవిని అప్పగించిన తోటి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. డీలర్ల శ్రేయ స్సుకు అనుగుణంగా పనిచేస్తామని, పెస్టిసైడ్స్, ఫర్టిలైజర్స్ సంఘానికి అధ్యక్షునిగా నియమించి నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్ డీలర్ల హక్కుల కోసం పనిచేస్తామని పిలుపునిచ్చారు.
వరంగల్ జిల్లాల నుండి సుమారు 500 మంది డీలర్లు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పరకాలలో మెగా జాబ్ మేళా..

**భారీగా పాల్గొన్న నిరుద్యోగులు..**

**నియామక పత్రాలను అందజేసిన మంత్రి శ్రీధర్ బాబు..**






**పరకాల,ఏప్రిల్ , 4(ప్రజాజ్యోతి):**
హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలోని లలిత కన్వెన్షన్ హాల్ లో పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ , పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. తదుపరి వివిధ కంపెనీలకు సెలెక్ట్ అయిన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. మున్సిపాలిటీ ఆవరణలో కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంబోత్సవం చేశారు. అదేవిధంగా పరకాల మున్సిపాలిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాలను పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కె.ఆర్ నాగరాజు, భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారా యణ, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావిణ్య, సత్య శారద, జిడబ్ల్యూఎంసి కమీషనర్ అశ్విని తానాజీ వాంకడే, కుడా చైర్మెన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, అదనపు కలెక్టర్లు వెంకటరెడ్డి, సంధ్యా రాణి , ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## మహిళలకు అవగాహన కల్పించిన సఖి లీగల్ అడ్వైజర్ శ్రీదేవి..




**ఎల్కతుర్తి ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి):**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్లభాపూర్ గ్రామంలో వివో కమ్యూనిటీ హాల్ లో మహిళ శిశు సంక్షేమ శాఖ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది సఖి యొక్క ముఖ్య ఉద్దేశాలు అందించిన సేవలను తెలియజేయుటకు సఖి లీగల్ అడ్వైజర్ మేడం శ్రీదేవి,కేస్ వర్కర్ అనూష,పాల్గొని సఖి సెంటర్ యొక్క ముఖ్య ఉద్దేశాలు అందించిన సేవలను వివరించడం జరిగింది ఐదు రకాల సేవలను గురించి తెలుపుతూ కౌన్సిలింగ్ సహాయం వైద్య సహాయం పోలీస్ సహాయం తాత్కాలిక వసతి న్యాయ సహాయం ఐదు రకాల సేవలను గురించి తెలుపుతూ చట్టాలపై ప్రతి ఒక్క మహిళలకు అవగాహన ఉండాలని చెప్పడం జరిగింది సఖి సెంటర్ యొక్క ముఖ్య ఉద్దేశాలు తెలుపుతూ గృహ హింస లైంగిక వేధింపులు పనిచేసేచోట వేధింపులు అత్యాచారాలు ఇలాంటి రక్షణ పొందడానికి సఖి సెంటర్ పనిచేస్తుందని చెప్పడం జరిగింది సఖి సెంటర్ సిబ్బంది 24 గంటలు పని చేస్తామని సమస్య ఉన్నప్పుడు 181 మహిళ హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేయడం ద్వారా తక్షణ సహాయం రక్షణ లభిస్తుందని అదేవిధంగ 08702452112, 7382983088 అనే నెంబర్ లకు కాల్ చేయడం ద్వారా బాధిత మహిళలకు సహాయం అందించ బడుతుంది అని చెప్పడం జరిగింది ఈ సదస్సులో వి వో ఏ రజిత ఎస్ హెచ్ జి గ్రూప్ లీడర్స్ మెంబర్స్ లు పాల్గొన్నడం జరిగింది. 39

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**హసన్ పర్తి, ఏప్రిల్-04(ప్రజాజ్యోతి):**
హసన్ పర్తి మండల పరిధిలోని బైరాన్ పల్లి గ్రామానికి చెందిన హసన్ పర్తి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బండి రజనీకుమార్ తల్లి బండి సారమ్మ దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్న పేట ఎమ్మెల్యే నాగరాజు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి, డైరెక్టర్ హసన్ పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతపాక సునీత, మండల మహిళా అధ్యక్షురాలు జోరికపుల, నాయకులు వీసం సురేందర్ రెడ్డి, రామంచ ఐలయ్య, యూత్ నాయకులు జట్టి యుగేందర్, మంద రాజు, నితిన్ రెడ్డి, తోపాటు మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి రోడ్డు ఆక్రమణ



**ఐనవోలు ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి):** ఆర్ అండ్ బి, బీటి రోడ్డు ఆక్రమణ, భూస్వాముల ఆగడాలు , నాలా కబ్జాలతో సహా పాత బిటి రోడ్లను వదలనీ భూ కబ్జా బకాసోరుడు, హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం ఫంతినీ వాగు డ్యాం సమీపంలో గతంలో కొత్త డ్యాం బీటీ రోడ్డు వేయగా, పక్కన పాత బీటి రోడ్డు ను ఒకవైపు జెసిపి తో కందకం తవ్వించి మరోవైపు కంపవేసి అటుగా వెళ్తున్న రైతులకు ఆ ప్రాంతంలో ఫంక్షన్ హాల్ నిర్మాణం చేస్తున్న వ్యక్తికి ఆటంకం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ అండ్ బి రోడ్డు ప్రభుత్వ ఆధీనంలో ఉన్న నిబంధనలు తుంగలో తొక్కి దారిని సైతం కబ్జా చేసిన. గ్రామ పంచాయతీ అధికారులు రెవెన్యూ అధికారులు ,పోలీసు అధికారులు, ఎవరు నిమ్మకు నీరు ఎత్తనట్టు వ్యవహరిస్తున్న తీరును పలు అనుమానాలు కలిగిస్తున్నాయని ఆ ప్రాంత చుట్టుపక్కల ప్రజలు ఆరోపించారు. సంబంధిత జిల్లా అధికారులు వెంటనే చర్యలు చేపట్టి దారికి ఆటంకం కలిగించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.... 16

# గట్టికల్లు గ్రామంలో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు



**రాయపర్తి ఏప్రిల్ , 4(ప్రజాజ్యోతి):** పాలకుర్తి నియోజకవర్గ ఎం.ఎల్. ఏ యశశ్విని ,ఝాన్సీ రేడ్డి ఆదేశాల మేరకు శుక్రవారంరాయపర్తి మండలంలోని, ఊకల్ గ్రామంలోతెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాని అధికారులతో పాటు ముఖ్య అతిథిగా పాల్గొని టెంకాయ కొట్టి ప్రారంభించిన మండల ముఖ్య నాయకులు రాయపర్తి పట్టణ పి.ఎ.సి.ఎ.స్ డైరెక్టర్ కుంట రమేష్.రాయపర్తి మండలంలోని,గట్టికల్ గ్రామంలోతెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తెల్ల రేషన్ కార్డు కలిగిన లబ్ధిదారులకు ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్ని టెంకాయ కొట్టి ప్రారంభించిన రాయపర్తి మండలం తహసిల్దార్ ఎం శ్రీనివాస్ సన్న బియ్యం పంపిణీ చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు ధన్యవాదాలు తెలుపుతున్నారు,రానున్న రోజుల్లో కూడా ప్రభుత్వాన్ని ఈ పథకాన్ని కొనసాగించాలి అని ఆకాంక్షిస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండలం తహసిల్దార్ ఎం శ్రీనివాస్, కుంట రమేష్,ఆకుల సురేందర్రావు, ఎండి నయీమ్, కాంచనపల్లి వనజరాణి, పాల్వంచ కోటేశ్వరరావు, రఫిక్, ఊకల్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బూడిద రవి,గట్టికల్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మెరుగు సంతోష్, మరియు స్థానిక ప్రజలు లబ్ధిదారులుపాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 04**

భారత రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర జై బాపు,జై భీం,జై సంవిధాను లో బాగంగా గణపురం మండ లం లక్ష్మారెడ్డి పల్లి గ్రామ ంలో కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర నిర్వ హించారు. మహాత్మా గాంధీ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగ పిటికలకు పూలమా లలు వేసి నినాదాలు చేశారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రేపాక రాజేం దర్,కార్యక్రమ మండల ఇన్చార్జి పంతకాని సమ్మయ్య మాజీ ఎంపీపీ కాటారం భూపాల పల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేంపటి భువన సుందర్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతూ ప్రజా స్వామ్యాన్ని ఖుని చేస్తుందని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు కొమ్ముకాస్తూ, అణగారిన వర్గాల హక్కులు కాలరాస్తున బీజేపీ వైఖరి నశించాలని నినదించారు. భారత రాజ్యాంగ మును కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గౌరవ గంద్ర సత్యనారాయణ రావు ఆద్వర్యంలో నెల రోజులు మండల వ్యాప్తంగా జరిగే యాత్రలో పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాలు ,విద్యావంతులు పాల్గొని విజయంతం చేయాలని కోరారు ఇట్టి కార్యక్రమం లో లక్ష్మారెడ్డి పల్లి మాజీ సర్పంచ్ ఒద్దుల విజయ అశోక్‌రెడ్డి మోలుగురి రాజు బిసి సెల్ మండల అధ్యక్షులు మేడిపెల్లి రాజు మండల పార్టీ సంయుక్త కార్యదర్శి మొగిలి శంకర్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు వీరమల్ల సంపత్ రెడ్డి యూత్ అధ్యక్షులు మామిడాల విజయ్ కుమార్ మిరియాల మాధవరెడ్డి ఏడెల్లి సురేష్ రెడ్డి కూచన రఘు పాల్గొన్నారు.

# ఈనెల 27న బహిరంగ సభ బి ఆర్ ఎస్ రాజతోత్సవ సభను విజయవంతం చేయండి



- అన్నిగ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా బహిరంగ సభకు తరలి రావలసిందిగా విజ్ఞప్తి
- సభ కోసం భూములు ఇచ్చిన చింతలపల్లి రైతులకు కృతజ్ఞతలు.
- మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్

**ఎల్కతుర్తి ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి):** ఈ సందర్భంగా సత్య సాయి గార్డెన్ లో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో సతీష్ కుమార్ మాట్లాడుతూ. ఎల్కతుర్తి మండల కేంద్రంలోని చింతలపల్లి వద్ద ఈనెల 27 న జరగబోయే భారీ బహిరంగ సభకు లక్షలాదిమంది వస్తున్న సందర్భంగా స్థానిక మండల నాయకులు కార్యకర్తలు సభ స్థలాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు కాంగ్రెస్ పార్టీ పైన వ్యతిరేకతతో జనం ఉన్నందున సభ భారీ ఎత్తున సక్సెస్ అయ్యే అవకాశం ఉన్నది రాష్ట్రం నాలుగు మూలల నుంచి వచ్చే కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పార్కింగ్ సౌకర్యం అన్ని విధాల సౌకర్యాలు చేస్తున్నట్లు తెలిపారు ఎల్కతుర్తి మండలం కేంద్రం నుండి అన్ని గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా బహిరంగ సభకు తరలి రావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు సభ కోసం భూములు ఇచ్చిన చింతలపల్లి రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ భీమదేవరపల్లి మండల అధ్యక్షులు మండల సురేందర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ సింగిల్ విండో వైస్ చైర్మన్ శేషగిరి మాజీ ఎంపీపీ తంగేడ శాలిని మహేందర్ మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరీ స్వామి మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కడారి రాజు మాజీ మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి రాష్ట్ర నాయకులు గోల్లె మహేందర్ బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్ మండల యూత్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి సోషల్ మీడియా ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గుండేటి సతీష్ నేత మండల ప్రధాన కార్యదర్శి జూపాక జడ్సన్ మండల యూత్ ఉపాధ్యక్షులు ఈర కమలాకర్ బీసీ సెల్ మండల అధ్యక్షులు చెవుల తిరుపతి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాతూరి శంకర్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు మదార్, జాగృతి మండల అధ్యక్షులు విక్రమ్ గౌడ్,వోడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్, మండల సీనియర్ నాయకులు దేవేందర్రావు, సాంబమూర్తి గౌడ్, రాజేశ్వరరావు, అల్ల కొండ రాజు, వెంకటేష్ యాదవ్, ప్రేమ్ సాగర్ రావు, చదిరం నాగేశ్వర్, బాబు రావు, జంగం రాజు,వేముల సమ్మయ్య, దుగ్యాని సమ్మయ్య, ప్రసాద్, చెవుల కొమురయ్య, కమలాకర్ రావు, సాతూరి చంద్రమౌళి, సతీష్, శివాజీ, బాబు, వేముల శ్రీనివాస్, కోరే రాజ్ కుమార్, వలి పాషా, డెంగు రమేష్, మొగిలి, అంబాల రాజ్ కుమార్, స్వామి రావు, మోహన్ రెడ్డి, రామ్ రెడ్డి, యూత్ నాయకులు శ్రీకాంత్ యాదవ్, సాంబరాజు, నవీన్ రావు, కొంగ ప్రవీణ్, సతీష్, ఉట్కూరి కార్తీక్, మురళి, నవీన్, రంజిత్ గౌడ్, అనిల్, భగవాన్ గౌడ్, సందెల నరేష్, అంచనగిరి స్వామి, మహిళా నాయకులు క్రిష్ణ వేణి, భాగ్య, తదితరులు పాల్గొన్నారు.



# దామరవంచ గురుకులంను ఆకస్మిక తనిఖీ చేసిన

**- ఆదివాసి కాంగ్రెస్ జిల్లా వైస్ చైర్మన్ భూక్య పద్మ**



**తొర్రూరు , ఏప్రిల్ 4 ( ప్రజా జ్యోతి ):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం దామరవంచ గురుకుల పాఠశాలను శుక్రవారం ఆదివాసి కాంగ్రెస్ మానుకోట జిల్లా వైస్ ఛైర్మేన్ భూక్య పద్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంట గదిలోనికి పోయి వంట చేస్తున్న పనితీరును కూరగాయలను పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యార్థులతో మాట్లాడి ఉపాధ్యాయులు పాఠాలు మంచిగా చెప్తున్నారా లేదా అని సమయపాలన పాటిస్తున్నారా లేదా అని వాకబ్ చేశారు. అదేవిధంగా విద్యార్థులతో మాట్లాడుతూ తల్లిదండ్రులు కష్టపడి పిల్లలు ఉన్నత స్థితిలోకి ఎదగాలని ఉద్దేశంతో వారికి కష్టమైనప్పటికీ చదివిస్తున్నారని వారి ఆశయాలను నిలబెట్టేందుకు విద్యార్థులు కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా పేరు నిలబెట్టే విధంగా విద్యార్థులు బాగా చదివి ఉపాధ్యాయులకు తమకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల మేలు కోసం సన్న బియ్యంతో పాటు మీల్స్ చార్జీలు పెంచి ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనలు ఇబ్బంది పడుతున్నారని వారికి నాణ్యమైన భోజనం ఇచ్చే ఉద్దేశంతో సన్నబియ్యం ఇవ్వడం జరుగుతుందని ఆమె తెలిపారు. స్కూల్ పరిసరాలను పరిశీలించి యాజమాన్యాన్ని ప్రిన్సిపల్ ని ఆమె అభినందించారు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్... రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

**- భారతరాజ్యాంగం పట్ల ఢిల్లీ పార్లమెంటులో.... అనుచిత వాఖ్యలను ఖండిస్తూ**




**భీమదేవరపల్లి ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి.**

...తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్.. రాజ్యాంగ పరిరక్షణ యాత్రను మండలంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. భీమదేవరపల్లి మండల అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య , ఇంచార్జ్ కొలిపాక నరేష్ అధ్యర్యం లోశుక్రవారం మండలం లోని ధర్మారం, చంటయ్యపల్లి, కోత్తకొండ గ్రామాల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి పాదయాత్ర చేస్తూ ప్రజలను కలుస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ, గాంధీజి, అంబేద్కర్ ఆశయాలు రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమౌతుందని తెలుపుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఈ 16 నెలల్లో చేసిన, ఇచ్చిన సంక్షేమ పథకాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు జడ్పిటిసిలు ,మాజీ మండల అధ్యక్షులు ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. 40

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి విజయవంతం చేయండి

**భీమదేవరపల్లి ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి.** మండలంలో నిర్వహించే డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని విజయవంతం చేయాలని మండల జయంతి కమిటీ అధ్యక్షులు కొలుగురి రాజు పిలుపునిచ్చారు. మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించే జయంతితో పాటు, మండల కేంద్రంలో భీమదేవరపల్లి హుస్నాబాద్ క్రాస్ వద్ద భీమదేవరపల్లి గ్రామ శాఖ అంబేద్కర్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ విగ్రహ కమిటీ చైర్మన్ పచ్చునూరి కరుణాకర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి ఉత్సవాలలో పాల్గొనాలని కోరారు. ఈ దేశానికి తొలి ఉపప్రధానిగా ఎన్నో సేవలు అందించారు .ఎస్సి బిసి మైనారిటీల రిజర్వేషన్ల కోసం పోరాటం చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రావ్ సేవలు మరువలేనివి అన్నారు . భీమదేవరపల్లి క్రాస్ వద్ద ఉదయం 11 గంటలకు జయంతి నిర్వహించడం జరుగుతుంది. భీమదేవరపల్లి మండలంలోని పలు రాజకీయ నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీలు, మైనార్టీలు, ఉద్యోగస్తులు ప్రతి ఒక్కరు జయంతి ఉత్సవాలలో పాల్గొనాలని అన్నారు.